# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 466 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,బుధవారం.17.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ప్రజా భవన్‌లో కౌమార బాలికల సాధికారత పై రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

హైదరాబాద్ బేగంపేటలోని ప్రజా భవన్‌లో కౌమార బాలికల భద్రత, ఆరోగ్యం, పోషణ, సాధికారతపై రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమం ప్రారంభంSERP, మహిళా–శిశు అభివృద్ధి శాఖ, యూనిసెఫ్ ఆద్వర్యంలో డి ఆర్ డి ఓ.లు, అదనపు డి ఆర్ డి ఓ లు, టి డబ్ల్యూ ఓ. కోసం అవగాహన కార్యక్రమం అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్య అతిధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మహిళా స్వయం సహాయక సంఘాల తరహాలో కౌమార బాలికా సంఘాల ఏర్పాటు పై దిశా నిర్దేశం పాల్గొన్న సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, అడిషనల్ సీఈఓ కాత్యాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ డైరెక్టర్ జి. సృజన, (యు ఎన్ ఐ సి ఈ ఎఫ్)చైల్డ్ ప్రొటెక్షన్, కౌమార %ద% యువజన అభివృద్ధి అధికారి ఎం. మురళీకృష్ణ, తరుణి సంస్థ చైర్ పర్సన్ మమత రఘువీర్

## జగన్ ని చంద్రబాబు కేసీఆర్ ని రేవంత్ని అరెస్ట్ చేయరు ఎందుకంటే ?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

రాజకీయాల్లో చాలా లెక్కలు ఉంటాయి. ఎక్కడ ఏ లెక్క కలిపితే ఏది ప్లస్ అవుతుంది లేదా ఏది మైనస్ అవుతుంది అన్నది పొలిటికల్ మేథమెటిక్స్ లో అవగాహన ఉన్న వారికే అర్థం అవుతుంది. అందుకే ఒకటి ని ఒంటరి అంకెగానే ఉంచాలని చాలా మంది చూస్తారు. పొరపాటున మరొకటి చేరితే అది రెండు కావచ్చు ఇరవై రెండు కూడా కావచ్చు. అలాగే కొన్ని సెంటిమెంట్లు ఉంటాయి. వాటిని ఏ మాత్రం టచ్ చేసినా రివర్స్ లోనే కొడతాయి. అందుకే అన్ని విషయాలను బాగా పరిశీలించిన మీదటనే కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఇక ఇపుడు చూస్తే సరికొత్త రకం స్ట్రాటజీ కూడా అమలులో పెడుతున్నారు. అది బాగా వర్కౌట్ అవుతోంది కూడా

ఆ ఇద్దరికీ నో అరెస్ట్

అవుని తెలుగు నాట రాజకీయాలు చూస్తే ఆ ఇద్దరి అరెస్ట్ అన్నది అసలు జరిగే అవకాశం లేదని అంటున్నారు. అదెలా అంటే దానికే పొలిటికల్ మేథమెటిక్స్ అడ్డం పడుతోంది అని అంటున్నారు. అందుకే జగన్ ని చంద్రబాబు కానీ కేసీఆర్ ని రేవంత్ రెడ్డి కానీ అరెస్ట్ చేసే చాన్స్ అసలు లేనే లేదని అంటున్నారు. ఇక రాజకీయ లెక్కలు చూస్తే గతంలో రేవంత్ రెడ్డి ని కేసీఆర్ ప్రభుత్వం అరెస్టు చేసింది. దాంతో ఆయనకు అమాంతం సింపతీ పెరిగింది. ఏకంగా సీఎం అయిపోయారు. అలాగే చంద్రబాబుని ఎన్నికలు ఆరు నెలల వ్యవధిలో ఉంచుకుని జగన్ ప్రభుత్వం అరెస్ట్ చేస్తే కూటమి మునుపెన్నడూ లేని విధంగా 164 సీట్లతో అధికారంలోకి వచ్చింది. వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితం అయిపోయింది. బాబు నాలుగవ సారి ముఖ్యమంత్రి అయిపోయారు.

సెంటిమెంట్ మహిమ

ఇదంతా సెంటిమెంట్ మహిమ అని అంటున్నారు. భారత దేశంలో సెంటిమెంట్ పొలిటికల్ గా సూపర్ హిట్ అవుతుంది. జైలుకు ఎవరైనా వెళ్తే చాలు ఎక్కడ లేని సానుభూతి వస్తుంది. అయ్యో పాపం అని కూడా జనాలు అనుకుంటారు. దాంతో జైలుకు వెళ్ళి వస్తే కనుక ఏకంగా సీఎం పీఠానికే గురి పెడతారు. అందుకే ఎప్పటికీ ఈ తప్పు రాజకీయ గణితం బాగా చదువుకున్న వారు ఎవరూ చేయరనే అంటారు.

వారంతా గెలిచారు

జైలుకు వెళ్ళి వచ్చి సీఎంలు అయిన వారు భారత దేశ రాజకీయ చరిత్రలో చాలా మంది ఉన్నారు. తమిళనాడులో జయలలితను జైలులో చాలా కాలం పెట్టారు. అంతే ఆమె జైలు నుంచి బయటకు వచ్చి ఒక్కసారి కాదు రెండు సార్లు వరసగా గెలిచి డీఎంకే భారీ షాక్ ఇచ్చారు. దాని కంటే ముందు కరుణానిధిని అర్ధరాత్రి అరెస్ట్ చేస్తే ఆయన కూడా అప్పటి అన్నా డీఎంకే ప్రభుత్వాన్ని పేక మేడ మాదిరిగా కూల్చేసి మొత్తం అసెంబ్లీ సీట్లను ఊడ్చేశారు. బీహార్ లో చూస్తే ఆర్జేడీ లీడర్ గా ఉన్న లాలూ యాదవ్ ని జైలుకు పంపించిన తర్వాత



ఆయన పార్టీ మరింతగా పుంజుకుని గ్రాస్ రూట్ లెవెల్ లోకి వెళ్ళి పాతుకుపోయింది. ఆయన సతీమణి అనేక ఏళ్ళ పాటు సీఎం గా పనిచేయడానికి లాలూ జైలు జీవితం ఇంధనంగా మారింది.

జార?ండ్ లో సీన్ అదే

ఇక ఆ మధ్య జరిగిన జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ముందు అప్పటి సీఎం హేమంత్ సోరెన్ ని అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. ఆయన పార్టీ కూడా ఎన్నికల్లో గెలిచి మరోసారి హేమంత్ సీఎం అయిపోయారు. దాంతో అధికారంలోకి రావాలనుకున్న బీజేపీ ఆశలు అన్నీ అడియాశలు గా మారాయి. ఇలా తరచి చూస్తే దేశంలో ఎన్నో అరెస్టుల వెనక ఎన్నో సెంటిమెంట్లు ఉన్నాయని చెప్పాల్సి ఉంది.

జగన్ ని స్ట్రాంగ్ గా చేసింది

ఇక ఉమ్మడి ఏపీలో చూస్తే అప్పటి అధికార కాంగ్రెస్ ప్రభుత్వం జగన్ ని జైలు పాలు చేసింది. పదహారు నెలల పాటు జగన్ జైలు జీవితాన్ని అనుభవించారు ఆయన జైలులో ఉండడం ఆయన పార్టీకి బాగా కలసి వచ్చింది. వైసీపీ ఒక బలమైన ఫోర్స్ గా ఏపీలో స్థిరపడడానికి జగన్ అరెస్ట్ అన్నది ఎంతగానో ఉపకరించింది అన్న విశ్లేషణలు ఉన్నాయి. అందుకే ఇవన్నీ చూసిన వారు ఎవరూ జగన్ ని కేసీఆర్ ని ఏరి కోరి మరీ అరెస్ట్ చేయాలని అనుకోరని అంటారు.

ప్రజా కోర్టులోనే

ఇపుడు కొత్త రకం స్ట్రాటజీ వర్కౌట్ అవుతోంది. అదేంటి అంటే జైలు దాకా పంపించి ప్రత్యర్థికి సానుభూతిని కోరి మరీ అందించకుండా ప్రజా కోర్టులోనే వారిని దోషులుగా చూపే ప్రయత్నం చేస్తున్నారు. లక్షల కోట్ల అవినీతి చేశారని రాష్ట్ర ఖజానా దోచబెట్టారని ప్రజా ధనం లూటీ చేశారని ఇలా ఆయా సందర్భాలలో జనాల ముందు అదే పనిగా ఏకరువు పెట్టడంతో జనంలో బలమైన ముద్ర వేయ్యానికి చూస్తున్నారు. దాని వల్ల ఆ పార్టీ వస్తే అవినీతి చేస్తారు అని ఆ నాయకుడికి అధికారం ఇస్తే అరాచక పాలన తెస్తారని జనాలలో కనుక ఒక బలమైన అభిప్రాయం పడితే వారి ఇమేజ్ వారి పొలిటిక్స్ రెండూ మసకబారిపోతాయి. అందుకే అరెస్టులూ జైళ్ళూ అని హడావుడి చేయకుండా ఈ సరికొత్త స్ట్రాటజీనే పొలిటికల్ మాస్టర్లు ఎంచుకుంటున్నారు అని అంటున్నారు.

## రేపు విశాఖలో పర్యటించనున్న సీఎం చంద్రబాబు.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

రేపు ఏయూలో జరగనున్న స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం, హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు. మహిళల ఆరోగ్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక వైద్య శిబిరాలపై సీఎం ప్రసంగం. రేపు మధ్యాహ్నం 3 గంటలకు రాడిసన్ బ్లూ రిసార్ట్సుకు వెళ్లనున్న సీఎం చంద్రబాబు. గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఆధ్వర్యంలో జరిగే సదస్సులో పాల్గొననున్న సీఎం చంద్రబాబు.

## వరద బాధితుల పరామర్శకు వెళ్లిన రాహుల్‌కు అడ్డంకులు

చండీగీఢ్ : నివాస్ న్యూస్ ప్రతినిధి పంజాబ్‌లోని రావి నది సమీపంలో వరద ప్రభావిత గ్రామాన్ని సందర్శించేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పోలీసులు ఇటీవల అడ్డుకున్నారు. ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమృతసర్, గురుదాస్‌పూర్ జిల్లాలలో వరద బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. అనంతరం భారత్–పాకిస్తాన్ సరిహద్దులోని తూర్ గ్రామానికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే రావి నదిని దాటకుండా ఆయనను పోలీసు అధికారులు నిలువరించారు. దీనిపై రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఆయన ఆ గ్రామం వైపు చూపిస్తూ 'భారత భూభాగంలో నన్ను క్షేమంగా ఉంచలేమని మీరు చెబుతున్నారా? ఇది భారతదేశం కాదా?' అని పోలీసు ఉన్నతాధికారిని రాహుల్ నిలదీశారు. రాహుల్ వెంట ఉన్న స్థానిక నేతలు అమరీందర్ సింగ్ రాజా, సుఖ్‌జిందర్ సింగ్ రంధావాలు కూడా ఉన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేతకు కూడా రక్షణ కల్పించలేని స్థితిలో పంజాబ్ పోలీసులు ఉన్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.









## ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థను బీఆర్ఎస్ చిన్నాభిన్నం చేసింది

రెండవ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

ఫీజు బకాయిల భారాన్ని బీఆర్ఎస్ మా మీద మోపింది. విద్యార్థుల భవిష్యత్తుకు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ప్రభుత్వానికి భారమైనా, విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని బకాయిలు చెల్లిస్తున్నాం.

## నేటినుంచి మంత్రి నారా లోకేష్ లండన్ పర్యటన.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

నవంబర్ 14, 15 తేదీల్లో వైజాగ్‌లో జరిగే పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు సంబంధించిన అధ్యయనానికి నారా లోకేష్, ఇండస్ట్రీస్ డైరెక్టర్ లండన్ పర్యటన. ఎడ్యుకేషన్, హెల్త్, ఫార్మా రంగాలపై అధ్యయనం. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి చర్చ.




## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలను ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ నరసింహలపేట ప్రాథమిక సహకార వ్యవసాయ సొసైటీ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,**



**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 16(నివాస్ న్యూస్)**

మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మరిపెడ మండలంలోనీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలను పర్యటించారు, మరిపెడ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించి సరఫరా చేస్తున్న ప్రక్రియను పారదర్శకంగా ప్రతి ఒక రైతుకు అందే విధంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని, సూచించారు. వచ్చిన రైతులకు నీడ మంచి నీటి వసతులు కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చెయ్యాలని సూచించారు. యూరియా అమ్మకాల రిజిస్టర్ ఎప్పటికి అప్పుడు నమోదు చెయ్యాలని యూరియా పంపిణీ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరిపెడ మండలంలో గిరిపురంలో ఉన్న కేజీబీవీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ గది, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం సూచించిన విధంగా బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, వైద్య పరీక్షలు, ప్రతి సబ్జెక్టు పై అవగాహన డిజిటల్ తరగతులు క్రీడా సాంస్కృతిక విభాగాలలో శిక్షణలో అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, తదితరులు ఉన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, ప్రాథమిక సహకార వ్యవసాయ సొసైటీ నరసింహలపేట, పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహుల పేటను సందర్శించారు.

## కృష్ణ మండల సమీకృతి భవనాల నిర్మించుటకు మంత్రి వాకిటి శ్రీహరి కి వినతి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల ఎంపీడీఓ మరియు ఇతర ప్రభుత్వ మండల సమీకృత భవనాలను నిర్మించుటక తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక , మత్స్యశాఖ , డైరీ డెవలప్మెంట్ , క్రీడకు మరియు యువజన శాఖ మంత్రివర్యులు. వాకిటి శ్రీహరి కి వినతి పత్రం అందించడం జరిగినది , వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పని ప్రారంభించాలని ఆదేశాలివ్వడం జరిగినది. కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , కాంగ్రెస్ నాయకులు సంతోష్ పాటిల్ , సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో మహిళ మృతదేహం కలకలం...

నివాస్ న్యూస్ /న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి:- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చర్లపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం మహిళ మృతదేహం లభ్యమైంది. గుర్తు తెలియని దుండగులు ఆ మహిళను హత్య చేసి, గోనెసంచిలో కట్టి రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ వద్ద పడేసి వెళ్లినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమాని స్తున్నారు .మృతదేహం డీకంపోజ్ కావడంతో దుర్వాసన వెదజల్లగా, అక్కడి స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం పంపించారు. ఈ హత్య వెనుక గల కారణాలు, మృతురాలి వివరాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.....



## ఎమ్మెల్యే చెప్పినా పట్టించుకుంటేనా..!

వినుకొండ : నూజెండ్ల మండలం ముక్కెళ్లపాడు గ్రామంలో తాగునీటి పైపు లైన్‌పై విద్యుత్ స్తంభం వేయడంతో పైపు పగిలి నీరు వృథాగా పోతున్నాయి. గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యే ప్రధాన పైపులైన్ పగిలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. ఇదంతా జరిగి నాలుగు రోజులవుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. గ్రామంలో 50 ఏళ్ల నాటి విద్యుత్తు స్తంభాలను మార్చి కొత్త వాటిని ఈనెల 11న వేశారు. 12వ తేదీన ఉదయం గ్రామానికి తాగునీటిని విడుదల చేయగా పైప్‌లైన్ పగిలిన విషయం తెలిసింది.

## మొక్కలను నాటండి... వాటిని సంరక్షించండి: గ్రంథాలయ చైర్మన్ వీరబాబు

**ప్రకృతి ప్రేమికులు కె ఎన్ రాజశేఖర్,నైనిక రజువా కు అభినందన**



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో,వాటిని సంరక్షించుకోవడం కూడా అంతే ముఖ్యమని గ్రంథాలయ చైర్మన్ వీరబాబు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మన్ కీ బాత్ కే ఎన్ మొక్కల రాజశేఖర్,ప్రకృతి హరిత దీక్షాపరురాలు నైనిక రజువా కలిసి వీరబాబును సన్మానించి ఆయనకు మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ.. మొక్కల రాజశేఖర్ చేస్తున్న ప్రకృతి సేవలను అభినందించారు. ఆయన మున్ముందు మరెన్నో అవార్డులు సాధించి,వనజీవి రామయ్య స్థాయిలో పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే "పూల బొకేలు వద్దు పచ్చని మొక్కలే ముద్దు" అనే నినాదంతో మొక్కలు పంపిణీ చేస్తున్న చిన్నారి నైనిక రజువాను ప్రత్యేకంగా ప్రశంసించారు. మొక్కలు నాటడమే కాదు, అవి పెరుగుతున్నాయా లేదా అనేది పరిశీలించడం చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. మొక్కలను సంరక్షించడం ద్వారానే భవిష్యత్తు తరాలకు అవి ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అంతరించిపోతున్న అడవులకు ప్రత్యామ్నాయంగా మొక్కలు పెంపకం చేపడితే, రానున్న కాలంలో అవి మహావృక్షాలుగా మారి ప్రకృతి సమతుల్యతను కాపాడతాయని వీరబాబు అన్నారు.

## నాగారం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అవినీతి అక్రమ కట్టడాలకు రాజమార్గం









**నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా సెప్టెంబర్ 16 ప్రతినిధి**

నాగారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలకు ఎలాంటి అదుపు లేకుండా పోతోంది. అనుమతులు ఒకటే నిర్మాణం వేరే. అధికారుల నిర్లక్ష్యం, లంచాల మత్తులో కూరుకుపోయిన టౌన్ ప్లానింగ్ విభాగం వల్ల ఈ గజిబిజి కొనసాగుతోందని స్థానికులు మండిపడుతున్నారు. అనుమతుల వాస్తవం నిర్మాణాల వాస్తవం:స్టిల్ట్ ప్లస్ రెండు అంతస్తులకు మాత్రమే అనుమతి ఉంటే, పార్కింగ్‌కు కేటాయించాల్సిన స్టిల్ట్‌ను పూర్తిగా కమర్షియల్ షాపులుగా మార్చేస్తున్నారు. పాత ఇళ్లపై క్రొత్త అనుమతి తీసుకొని పాత ఇంటిని కూల్చకుండా రెండు అంతస్తులు వేసి, "పెంట్ హౌస్" పేరుతో మరొక ఫ్లోర్ కడుతున్నారు. నిజానికి పాత ఇల్లు పై అంతస్తులు వేయాలంటే కొత్త పర్మిషన్ తప్పనిసరి. కానీ అధికారులు కళ్ళుమూసుకుని చూస్తున్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజల ఆరోపణలు స్పష్టంగా ఉన్నాయి – ప్రభుత్వ జీతాలతో సరిపోక లంచాల వాసనకు బానిసలైన అధికారులు అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారు. స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు– ఇలాంటి అవినీతి అధికారులపై ఉన్నతాధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకుని, విధుల నుండి తొలగించాలి.

## హెవెన్ డౌన్ కాలనీ లో డ్రైనేజ్ పనులు ప్రారంభోత్సవం



**మేడ్చల్ కీసర సెప్టెంబర్ 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధి గోధుమ కుంట హెవెన్ డౌన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పిలుపుమేరకు కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి , గోధుమకుంట ఎక్స్ ఎంపిటిసి కిరణ్ జ్యోతి ప్రవీణ్ , గ్రామ శాఖ అధ్యక్షులు చీర కుమార్ , మాజీ వార్డ్ మెంబర్ చీర శేఖర్ ,ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్ , జనరల్ సెక్రెటరీ వీరయ్య , కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది......

## తెలంగాణ సాయుధ పోరాటంతోనే నిజాం సర్కార్ పతనం

**ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు.నల్లు సుధాకర్ రెడ్డి**



కురవి సెప్టెంబర్ 16(నివాస్ న్యూస్):కమ్యూనిస్టులనాయకత్వంలో కొనసాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంతోనే నిజాం సర్కార్ పతనమైందని ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి, అరుణ పతాకాన్ని ఎగురవేయగా ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్ బిజెపి లాంటి శక్తులు చరిత్రను పెద్ద ఎత్తున వక్రీకరించే ప్రయత్నాలు కొనసాగిస్తూ, మతము రంగు పులిమే కుయుక్తులను ప్రగతిశీల శక్తులు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు తెలంగాణ గడ్డపై భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వములో తిరుగుబాటు బావుటను ఎగురవేసి, భూస్వాముల కబంధ హస్తాలలో ఉన్న లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి, మట్టి మనుషులకు తిరుగుబాటును నేర్పించి భాంచన్ కాల్మొక్త దొర అన్న వారిచే బందూకులు పట్టించిన ఘనత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి, నాటి పోరాటంలో అమరులైన వీరుల స్మారకహాకేంద్రాలను ఏర్పాటుచేసి, సెప్టెంబర్ 17 విలీన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న అరుణ పతాకాన్ని ఎగరవేయగా, మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్న, దూది కట్ల సారయ్య, దొంతు రామ్మూర్తి, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, బసవ కొమరయ్య, గజ్జి చంద్రయ్య, నాగేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో జరిగే లంబాడీల ఆత్మగౌరవ నిరసన ధర్నాను జయప్రదం చేయండి....





హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 16 నివాస్ న్యూస్ ప్రతినిధి:- లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ గ్రేటర్ వరంగల్ కమిటీ. ఈరోజు హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ( ఎల్- జేఏసీ ) ఆధ్వర్యంలో హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద ఈనెల 19న జరిగే లంబాడీల ఆత్మగౌరవ నిరసన ధర్నాకు మద్దతుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జైసింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్ నాయకత్వంలోని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్- జేఏసీ సంపూర్ణంగా మద్దతు ప్రకటించి అందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది ఈసందర్భంగా గ్రేటర్ వరంగల్ లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ భుక్య మోతిలాల్ నాయక్, కన్వీనర్ బానోత్ నవీన్ నాయక్, కన్వీనర్ సునావత్ జవహర్ నాయక్ మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి సింగ్ నాయక్ ప్రసంగించారు ఈ సందర్భంగా రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీలను కించపరుస్తూ దూషిస్తూ అవమానిస్తూ మాట్లాడే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు

కో కన్వీనర్లు : సమ్మయ్య రాథోడ్, అజ్మీర వెంకట్ నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, గుగులోత్ వీరమ్మ భాయి, ధరావత్ దేవేందర్ నాయక్, అముగోత్ సుధాకర్ నాయక్, లావుడియా రాజు నాయక్, అజ్మీర సునీత బాయి, తేజావత్ ఫణి కుమార్ నాయక్, భూక్య రమేష్ నాయక్, బానోత్ వీరు నాయక్, లావుడియా బాలు నాయక్, బానోత్ అశోక్ నాయక్, బానోత్ శ్రీకాంత్ నాయక్, భూక్య సిద్దు నాయక్, ధరావత్ రాము నాయక్, లావుడియా రాము నాయక్, బానోత్ ఈరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ప్రధాన సమాషాలను పరిష్కరించండి.


**బీజేపీ మాగనూర్ క్రిష్ణ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. క్రిష్ణ, మాగనూర్ ఉమ్మడి మండలంలోని అనేక సమషల ను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విపక్షాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంనిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరకుమార్ దీక్షిత్. బి ఆర్ ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్ ఉమ్మడి రాష్ట్ర లో అణచి వెతకు గురైన క్రిష్ణ మండల%శీ% తెలంగాణ సాధించిన తర్వాత కూడా కృష్ణ మండలం ఏర్పడి 9సంవత్సరాలు కావస్తున్న సమస్యలు ఎక్కడి కక్కడే ఉన్నాయని కర్ణాటక సరిహద్దు సంస్కృతి సంప్రదాయలకు ఇక్కడి ప్రజలు నిలువెత్తు నిదర్శనం అని తెలంగాణ కే తలమణికంగా ఉన్న క్రిష్ణ మండలాన్ని ప్రభుత్వ%శీ% నిర్లక్ష్య%శీ% చేశాయని ఈ యొక్క సమస్యలు 1.క్రిష్ణ మండల కేంద్రం లో అస్తవ్యస్తమైన ప్రధాన రహదారి తో పాటు కుసుమర్తి, సుకుర్లింగం పల్లి,అయినపూర్ రోడ్డు నిర్మిచాలని. 2.మాగనూర్ మండలంలోని వాడ్వాట్ మందిపల్లి రోడ్డు నిర్మిచాలని. 3.మండలం ఏర్పడి 9 సంవత్సరాలు అయినా అధికారిక ఎం ఆర్ ఓ, ఎంపీడీఓ ఆఫీస్ లు లేకపోవడం విడ్డురం ఆ భానాలను నిర్మించాలని అని 4.శితిలావస్తలో ఉన్న ప్రాతమిక పాఠశాల భవనం కూల్చి నూతన భవనాలను నిర్మించలని విద్యార్థులకు అందుబాటులో కీ తీసుకు రావాలని 5. నత్త నడకన కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఆరోగ్యం సౌకర్యాలు కల్పించాలని 6.క్రిష్ణ గ్రామంలోనే నది ప్రవహిస్తున్న తీవ్ర త్రాగు నీటి ఎద్దడి ఉన్నందున నీటి సౌకర్యం కల్పించాలని, శేషాద్రి పవర్ ప్రాజెక్ట్ కు గత 30సంవత్సరాల రైతులు క్రితం ఇచ్చిన భూములకు ప్రాజెక్ట్ నిర్మించి ఉపాధి కల్పించాలని లేని యెడల వారి భూములను వారికి తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు .కార్యక్రమం లో బీజేపీ ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, కే తిమ్మప్ప, డీకే కిష్టప్ప, శంక్రప్ప బి ఆర్ ఎస్ నాయకులు శంకర్ నాయక్, మాజీ సర్పంచులు డీలర్ శివరాజ్, అశోక్ గౌడ,మాజీ కో ఆప్సన్ మెంబర్ ఖదీర్, మహాలింగ, మ్యాకలి భీమ్,బీజేపీ నాయకులు ఆంజనేయ, నర్సిరెడ్డి గౌడ, వడ్ల మారెప్ప, మనివర్ధన్, గౌరీశంకర్, మోహన్ కుమార్,ఉప్పరి అశోక్ గుండెల మహేష్ బి ఆర్ ఎస్ నాయకులు జగదీశ్ గౌడ,గుండెల లక్ష్మణ్, చిన్న అశోక్ గౌడ, చిన్నయ్యా గౌడ,బీజేపీ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హోం, మున్సిపల్, రెవెన్యూ పనితీరుపై సీఎం తీవ్ర అసంతృప్తి

ఆంధ్రప్రదేశ్ నివాసి న్యూస్ సెప్టెంబర్ 16సీఎం సర్వేలోనే జనంలో తీవ్ర అసంతృప్తి ఉన్నట్లుగా వెల్లడి హోంశాఖ, మున్సిపల్ శాఖ పనిచేయడం లేదని ఫీడ్ బ్యాక్ వచ్చిందని ప్రకటించిన సీఎం చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో సర్వే రిపోర్టులు వెల్లడించిన సీఎం ఏ పనిలో ఉన్నా మంత్రులు ఫైళ్లను క్లియర్ చేయాలని ఆదేశం



# చలో గిరిజన సంక్షేమ కమిషనరేట్ : టీఎస్ యుటిఎఫ్

## సెప్టెంబర్ 19న గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా




నివాస్ న్యూస్ భద్రాద్రి

గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయకపోవడం, అలాగే ఆశ్రమ పాఠశాలలు మరియు ఉపాధ్యాయుల ఇతర సమస్యలను పరిష్కరించడంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చూపుతున్న నిర్లక్ష్యానికి నిరసనగా ఈ నెల 19వ తేదీ (శుక్రవారం) ఉదయం మాసాబ్ ట్యాంక్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నారు. గత మూడు నెలలుగా ప్రమోషన్ కౌన్సిలింగ్ నిర్వహించాలని,గత సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించాలని కమీషనర్,సెక్రటరీ, మంత్రులకు ప్రాతినిధ్యం చేసినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేకపోవడంతో ఈ పోరాటానికి దిగాల్సి వస్తోందని టీఎస్ యుటిఎఫ్ నాయకులు తెలిపారు. ఆ సమయానికి అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే, ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని,దానికి అధికారులు పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవ వేడుకల లోగో ఆవిష్కరణ




నివాస్ న్యూస్ పాల్వంచ

కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్థాపనకు 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 28న జరగనున్న స్వర్ణోత్సవ వేడుకల కోసం రూపొందించిన ప్రత్యేక లోగోను ఘనంగా ఆవిష్కరించారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ చక్రవర్తి, రిటైర్డ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఖాదర్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ పాల్గొని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత సిబ్బంది పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. లోగో ఆవిష్కరణ అనంతరం పలువురు ప్రసంగిస్తూ స్వర్ణోత్సవ వేడుకల ను విజయవంతంగా నిర్వహించడానికి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రిటైర్డ్ టీచర్ చక్రవర్తి మాట్లాడుతూ, ఏర్పాటుచేసిన కమిటీ సభ్యులు తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థ గత అయిదు దశాబ్దాలుగా వేలాది గ్రామీణ విద్యార్థులకు విద్యా దీపాన్ని వెలిగించిందని, భవిష్యత్తులోనూ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి డిసెంబర్ 28న జరగనున్న స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నిర్ణయించారు.ప్రదీప్ కుమార్, వెంకటరత్నం, శ్రీనివాస్ కుమార్, ఏం. సత్య నారాయణ మొదలైన పూర్వ ఉపాధయుల తో పాటు వివిధ కమిటీలలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క నివాసము నందు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు పావని పుట్టినరోజు పండగ శుభాకాంక్షలు తెలిపారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16

ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని జన్మదినం సందర్భముగా స్వయంగా కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి దనసరి సీతక్క జన్మదినోత్సవం సందర్భముగా సమ్మక్క - సారలమ్మ దేవతల ప్రతిరూపం మంత్రి సీతక్క ఆశీర్వాదాలు అందుకున్న పావని మంగళవారం రోజున హైదరాబాద్ నందు మహాత్మా జ్యోతిభాపూలే మంత్రి సీతక్క నివాసం నందు ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని జన్మదినోత్సవం సందర్భముగా తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క స్వయంగా కేకును కట్ చేయించి, శాలువాతో సన్మానించి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సొంత ఖర్చులతో రోడ్డు గుంతలు పూడ్చిన కురవి ఎస్ఐ గండ్రతి సతీష్

## ఎస్సై గండ్రాతి సతీష్ చేస్తున్న పనులను చూసి అభినందనలు తెలుపుతున్న మండల ప్రజలు





కురవి,సెప్టెంబర్ 16 (నివాస్ న్యూస్) ప్రజా రక్షణే మా కర్తవ్యం అని కురవి ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఇటీవల కురవి మండలంలోనీ పెద్దతండా గ్రామ స్టేజి దగ్గర్లో, మొగిలిచర్ల గ్రామ సెంటర్లో, నారాయణపురం ఎక్స్ రోడ్, రాజోలు,బలపల గ్రామాల్లో భారీ వర్షాల వల్ల రహదారిపై గుంతలు పడటంతో వాటిని చూసి వెంటనే తనిఖీ చేసీ తన సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతలను మరమ్మతులు చేయించిన ప్రజా రక్షకుడు ఎస్సై గండ్రాతి సతీష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించి క్షేమంగా ఇంటికి వెళ్లాలని ఎస్సై గండ్రతి సతీష్ అన్నారు. అతనే ఒక సేవకుడిలా పార పట్టుకోని సిబ్బందులతో కలిసి గుంతలు ఉన్నచోట రాళ్లతో కూడిన డస్ట్ ను సదను చేశారు. పల్లెల్లో ఉన్న సమస్యలు తెలుసుకుని స్వయంగా ఎస్సై గండ్రాతి సతీష్ చేస్తున్న పనులను చూసి మండల ప్రజలు అభినందించి,సోషల్ మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

# ఉమ్మడి చిత్తూరు జిల్లా ముస్లిం మైనారిటీ ఆత్మీయ సదస్సులో పాల్గొన్న సత్యవేడు నియోజవర్గ వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ సోదరులు



నివాస్ న్యూస్ ప్రతినిధి

సత్యవేడు : సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూక తోటి రాజేష్ అన్న గారి పిలుపుమేరకు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగినది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భువన కరుణాకర్ రెడ్డి గారు. వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ స్టేట్ ప్రెసిడెంట్ వి ఖాదర్ భాషా గారు. తిరుపతి సమన్వయకర్త అభినయ రెడ్డి గారు. సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూక తోటి రాజేష్ అన్నగారు.ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం గారు వైయస్సార్ పార్టీ సెక్రటరీ షేక్ సిరాజ్ భాషా గారు. తిరుపతి జిల్లా జోనల్ ఇంచార్జ్ షఫీ అహ్మద్ ఖాదరి గారు మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మైనారిటీ సోదరులు మత పెద్దలు మల్లంగ్ ఇషాక్ యస్ కే అబ్దుల్ అబూబాకర్ జామ్న అలీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను

# కోడెల శివప్రసాదరావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నా




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16

రూపాయి డాక్టర్‌గా పేద ప్రజలకు వైద్యసేవలు అందించారు. పల్నాడు ప్రాంత అభివృద్ధికి విశేష కృషిచేసి ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేశారు : మంత్రి నారా లోకేష్

# మాతృభాష మాధుర్యంకై...!

## తెలుగు భాషపై పట్టుకై సంస్కృతి పరిరక్షణకు గిరి బిడ్డల్లో వికాసం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఎఎస్ స్పెషల్ విజన్

నివాస్ న్యూస్ భద్రాచలం

మాతృభాష మాధుర్యం వర్ణించలేనిది.అందులో తెలుగు భాష తీయదనం తెలియనిది కాదు.తెలుగు భాష పరిరక్షణకు ఎంతగానో పాటుపడుతున్నారు.గిరిజన విద్యాలయాల్లో తెలుగు భాష గొప్పతనాన్ని మరింత ఇనుమడింప చేసేలా బాల బాలికలను ప్రోత్సహిస్తున్నామని ఐటీడీఏ భద్రాచలం పీవో బి.రాహుల్ ఐఏఎస్ అన్నారు.తెలుగు భాష దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగులో కవితలు,శీర్షికలు,పద్యాలు, తెలుగులో మాట్లాడటం, ఏకపాత్రాభినయం,క్విజ్ పోటీలు నిర్వహించారు.

భాష పటుత్వం కోసం...

ఐటీడీఏ చరిత్రలోనే తెలుగు భాషా పటుత్వం కోసం జరిగిన ప్రయత్నంగా ఐటీడీఏ పీవో రాహుల్ చర్యను అభివర్ణించవచ్చు.

భాష పై పటుత్వం కోల్పోతున్న నేటి రోజుల్లో తెలుగు భాష పై పట్టు కోసం పిల్లల్లో సృజనాత్మక శక్తి తీసేందుకు వివిధ పోటీల నిర్వహణ ద్వారా తెలుగు భాషను కాపాడిన వాళ్ళం అవుతామని దేశ భాషలందు తెలుగు లెస్స అన్న తెలుగు కవుల మాటలు అక్షర సత్యమని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ పేర్కొన్నారు.

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగులో నిర్వహించిన వివిధ పోటీల నిర్వహణ సందర్భంగా




జరిపిన సభలో పిఓ ముఖ్య అతిథిగా పాల్గొని పలు అంశాల్లో పిల్లల ప్రదర్శనలు ద్వారా సాంప్రదాయాలు, కళలు ఎంత గొప్పవో కళ్ళకు కట్టినట్లు తేటతెల్లమైందన్నారు. భాషలో భావం ఉంటుందని, ఇటువంటి పోటీలు నిర్వహిస్తే పిల్లల్లో మేధాశక్తి పెంపొందుతుందన్నారు తెలుగు భాష తియ్యనిది అని,దానిని స్పష్టంగా ఉచ్ఛరించినప్పుడు మన సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనం తెలుస్తుందని వెల్లడించారు.ఈ పోటీలకు విశేష స్పందన రాగా,తెలుగు భాష అభివృద్ధికి తన వంతు కృషిసల్పిన ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ ను పలువురు అభినందించారు. తెలుగుదనం ఉట్టిపడేలా సాగిన ఈ సాంస్కృతిక పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు రక్తి కట్టించాయి.అద్వితీయమైన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆలోచింపచేసేలా ఉన్నాయి.ఈ పోటీల్లో బాలబాలికలు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ అంశాల్లో గెలుపొందిన బాలభారతులకు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ,విజయలక్ష్మి, ఐటిడిఏ యూనిట్ అధికారులు,ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఏ సీఎంవోలు రమేష్,రాములు, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్,రాధమ్మ, గురుకుల పాఠశాల,ఆశ్రమ పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లాలో మహిళల కోసం 12 రోజుల ఉచిత వైద్య శిబిరాలు

నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 16 ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్ర ఆరోగ్య / కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు (ప్రభుత్వ సెలవులు మినహా) 12 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఆల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గౌరవ అతిథులు ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 121 ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ 11 క్యాంపులు నిర్వహించనున్నారు.

శిబిరాలలో అందుబాటులో ఉండే సేవలు:

నిపుణుల సేవలు: ప్రసూతి, చిన్నపిల్లల వైద్యం, కంటి, దంత, చర్మ, చెవి-ముక్కు-గొంతు, సైకియాట్రీ విభాగాలకు చెందిన నిపుణులు అందుబాటులో ఉంటారు.

ఉచిత పరీక్షలు: బీపీ, షుగర్, క్యాన్సర్, టిబి, హిమోగ్లోబిన్ వంటి ముఖ్యమైన పరీక్షలు నిర్వహిస్తారు.

గర్భిణీలు, బాలింతలకు: ప్రత్యేక వైద్య పరీక్షలు, ఉచిత మందులు, కౌన్సిలింగ్, అవసరమైతే ఉన్నత ఆసుపత్రులకు రిఫరల్ సౌకర్యం కల్పిస్తారు.

పోషణ, మానసిక ఆరోగ్యం: రక్తహీనత చికిత్స, పోషకాహారంపై అవగాహన, బలహీనంగా ఉన్న పిల్లలకు వైద్యం, మానసిక ఆరోగ్యంపై కౌన్సిలింగ్ అందిస్తారు.

కిషోర బాలికలకు: ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమం విజయవంతానికి మహిళా, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి,



విద్యాశాఖలు సహకరిస్తున్నాయి. జిల్లాలోని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# టిజిఐఐసి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జంగారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన సంగారెడ్డి ఇంచార్జీ ఆర్ డి ఓ పాండు

సంగారెడ్డి జిల్లా నివాస్ సెప్టెంబర్ 16 సంగారెడ్డి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఇంచార్జి ఆర్ డి ఓ ఆర్ పాండు బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటి సారిగా టిజిఐఐసి గౌ టి నిర్మల జంగారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వెంట సంగారెడ్డి తహసీల్దార్ బి జయరాం ఉన్నారు. మరియు ఈ కార్యక్రమంలో చైర్మన్ తో నియోజకవర్గం పరిధిలోని గల భూ సమస్యల పరిష్కారంలో మన సంగారెడ్డి డివిజన్



ముందుండి పరిష్కరిస్తాను ఇంచార్జి ఆర్ డి ఓ పాండు మేడం కి హామీ ఇవ్వడం జరిగింది.

# బుధవారంప్రజాపాలన దినోత్సవం

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16 హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్ లో అధికారికంగా నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని, జాతీయ జెండా ఎగరవేయనున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండా ఎగురవేయాలని సర్క్యూలర్ జారీ చేసిన ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండా ఎగరవేయనున్నారు.



## నేడు సుప్రీంకోర్టులో వివేకా హత్య కేసు విచారణ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

నిందితుల బెయిల్ రద్దుపై సుప్రీంలో విచారణ

## అలిపిరి పాదాల చెంత నిర్లక్ష్యంగా శ్రీమహా విష్ణువు విగ్రహం







**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

మలమూత్రాలు, మద్యం బాటిల్స్ సమీపంలో నిరక్ష్యంగా వదిలేశారని భూమన కరణాకర్‌రెడ్డి ఆగ్రహం ఈ విగ్రహం చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయని, హైందవ ధర్మం పట్ల తీవ్ర నిరక్ష్యం అంటూ మండిపాటు తక్షణమే టీటీడీ చైర్మన్, పాలకమండలి రాజీనామా చేయాలని, సీఎం, డిప్యూటీ సీఎం స్పందించాలని డిమాండ్ అలిపిరి ఓల్డ్ చెక్ పాయింట్ కారు పార్కింగ్ వద్ద నిర్లక్ష్యంగా పడి ఉన్న శ్రీమహావిష్ణువు విగ్రహం హిందుత్వ సంఘాలు, మఠాధిపతులు మేల్కొవాలి వెంటనే స్పందించాలని కోరిన భూమన

## ఏపీ ఎక్సైజ్ కమీషనర్ గా రాహుల్ దేవ్ శర్మ కు అదనపు బాధ్యతలు




**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎక్సైజ్ శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సీనియర్ ఐపీఎస్ అధికారి రాహుల్ దేవ్ శర్మకు ఎక్సైజ్ కమీషనర్ గా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఫలితంగా రాహుల్ దేవ్ శర్మ ఇకపై డైరెక్టర్, ఎక్సైజ్ %ు% ప్రొహిబిషన్‌బీ మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌బీ కమిషనర్, డిస్టిలరీస్ %ు% బ్రూవరీస్ హోదాలలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ తాత్కాలిక ఏర్పాట్లు తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతాయని ప్రభుత్వం ప్రకటించింది.

## నైతిక బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే

బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి



**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

ప్రతి సంవత్సరం ఏ రాష్ట్రానికి ఎంత ఎరువులు కావాలో, ఆ రాష్ట్ర ప్రభుత్వాలు పంట సాగు వివరాల ఆధారంగా, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తాయి. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం మన దేశంలో ఎంత తయారు అవుతుంది, మిగతా అవసరమయ్యే ఎరువులు వేరే దేశాల నుండి ఎప్పుడు, ఎంత దిగుమతి చేసుకోవాలి అనే ప్రణాళికలు తయారు చెయ్యాలి.

సాధారణంగా మన దేశం 40 శాతం యూరియా చైనా, ఒమెన్ మరియు ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. మన విశ్వ గురువు మోదీ ప్రభుత్వం ఈ ఎరువులను తెప్పియడంలో విఫలం అయ్యారు.

మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా పేరుతో ఉదరగొడుతున్న కేంద్ర ప్రభుత్వం దేశీయ స్థాయిలో తయారీని ప్రోత్సహించకపోగా, యూరియా తయారు చేసే కంపెనీలకు సబ్సిడీ డబ్బులు సమయానికి ఇవ్వకపోవడం వల్ల వారు యూరియా ఉత్పత్తి తగ్గించారు.

మన రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుంది. ఈ మోడీ ప్రభుత్వం మీద మీద మొక్కుబడిగా రిపేర్ చెయ్యడం వల్ల ఒక నెల నడిస్తే రెండు నెలలు మెయింటేన్స్ వస్తుంది. దీనివల్ల ఈ కర్మాగారం ఉత్పత్తి సామర్థ్యం చాలా తగ్గింది.

మన రాష్ట్ర బిజేపీ 6 ఎంపీ లు, ఇద్దరూ కేంద్ర మంత్రులు మన రాష్ట్ర ఎరువుల అవసరాలు ఎంత , మన రాష్ట్రంలో తయారీ ఎంత , బయట నుండి ఎంత కావాలి అనే కనీస అవగాహన లేదు.

ఈ సంగతి ఇట్ల ఉంటే, ఇదే మోడీ ప్రభుత్వం లో కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు, కేసీఆర్ కి వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన, రైతులు పట్ల ప్రేమ , ఏ పంటలకు, ఎంతెంత ఎరువులు వేయాలి అనే విషయ పరిజ్ఞానం ఉంది కావున, అధికారులతో ముందస్తు సమీక్షలు జరిపి దేశంమొత్తం డిమాండ్ లేని సమయంలో అనగా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎరువులను తెచ్చి గ్రామాలలో నిలువ చేశారు. దీనివల్ల రైతులు ఎటువంటి బాధబంది లేకుండా వ్యవసాయం చేశారు, మంచి దిగుబడులు తీశారు రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో ఉంచారు.

కానీ ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారులతో ముందస్తు సమీక్షలు నిర్వహించకపోగా, యూరియా తెప్పించుకోవడంలో కనీస అవగాహన లేకపోవడం వల్ల ఈ సమస్య మరింత జాటిలమయ్యింది, రైతులను రోడ్లమీదకు తెచ్చింది. వచ్చిన యూరియా ను కూడా సరిగ్గా పంచకుండా, ఈ ప్రభుత్వం రైతులను గోదలను తరిమినట్టు తరుముతున్నారు. రైతులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చెయ్యకుండా ఎండకు, వానకు సంపుతున్నారు.

ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వరి పంట పొట్ట దశలో ఉంది, మొక్క జొన్న కంకి వేసి దశలో ఉంది, ప్రత్తి పంట పూత మరియు కాయ దశలో ఉన్నాయి. ఈ దశలలో యూరియా సమయానికి తప్పనిసరిగా వేయాలి, ఒకవేళ యూరియా సమయానికి వేయకపోయినా లేదా ఆలస్యంగా వేసిన దిగుబడులు తగ్గుతాయి, ఇప్పటిదాకా పెట్టిన పెట్టుబడులు కూడా రావు.

అసలుకే యూరియా దిక్కులేదురా నాయనా అంటే, సందట్ల సడేమియా లాగా ఈ కాంగ్రెస్ నాయకులు వచ్చిన యూరియా ను బ్లాక్ మార్కెట్ చేసి సంచికి 400 నుండి 450 రుపాయలు తీసుకొని, అవసరం లేని మందులను అంటగడుతూ రైతులను రాబందుల్లా దోచుకుంటున్నారు.

ఈ పాపాలకు కారణం కేంద్రం లో ఉన్న మోదీ ప్రభుత్వం మరియు రాష్ట్రంలో ఉన్న రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం కదా అని బడే నాగ జ్యోతి గారు ప్రశ్నించారు

## మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ ఆడుతున్నడ్రామ వివరించిన చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

1995 నాటికి 650 మెడికల్ సీట్లు మాత్రమే ఉండేది నేను ముఖ్యమంత్రి అయ్యాక 12 82 తేగలిగాం. గతంలో జిల్లాకు ఒక వైద్య కళాశాల పెట్టా అని వైద్య ఆరోగ్య రంగంలో ఏం జరిగిద్దరుగా మారింది. ప్రతి ఒక్క కిలోమీటర్కు ఒక్క ఎలిమెంటరీ స్కూల్ ప్రతి 3 కి కు అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రతి 5 కిలోమీటర్ల కి హై స్కూల్, ప్రతి మండలంలో ఒక జూనియర్ కాలేజీ రెవెన్యూ డివిజన్ కు ఒక ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టాం. ఇది విద్యారంగంలో మా ప్రభుత్వం ముద్ర. ఇప్పుడు కొంతమంది తయారయ్యారు మెడికల్ కాలేజీలకు వీళ్లు ఖర్చు చేసింది. కేవలం ఐదు శాతం నీతులు మాత్రమే. 5% వర్క్ చేసి మొత్తం కట్టేస్తామని చెప్తున్నారు గతంలో వాళ్ళు 50% సీట్లు ఫ్రీ పెట్టారు ఇప్పుడు కూడా అదే కొనసాగుతుంది పి పిపి విధానములో చేపట్టే మెడికల్ కాలేజీల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కొనసాగుతాయి ఒక పిరియడ్ ఆఫ్ టైం తర్వాత అది ప్రభుత్వం ఆస్తి అవుతుంది దీనికి కొందరు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు.

## ఓరి మీ వేషాలు తగలెయ్య పేకాట కోసం ఎక్కడా స్థలం లేనట్టు నది మధ్య లోకి వెళ్లారు

### పేకాట గీకట జంతా నై మా ప్రాణాలు కాపాడండి మహా ప్రభో అని వేడుకున్నారు చివరికి పేకాట రాయుళ్ల !





**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

నెల్లూరులోని భగత్ సింగ్ కాలనీ వద్ద ఉన్న పెన్నా నదిలో పది మంది యువకులు చిక్కుకుపోయారు. పేకాట ఆడేందుకు నది మధ్యలోకి వెళ్లారు. సోమశిల డ్యామ్ నుంచి నీటిని విడుదల చేసిన క్రమంలో ఒక్కసారిగా నదిలో నీరు చుట్టుముట్టింది. దీంతో ఆ పది మంది అక్కడే చిక్కుకుపోయారు. స్థానికులు సమాచారంతో అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి సురక్షితంగా వారిని బయటికి తీసుకొచ్చారు.

## ఐటీఆర్ దాఖలు గడువు నేటితో ముగింపు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**




ఆదాయ పన్ను రిటర్నుల ఐటీఆర్,దాఖలు విషయం లో పన్ను చెల్లింపుదారు లకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఊరట కల్పించింది. 2025-26 మదింపు సంవత్సరానికి సంబంధించి ఆదాయ పన్ను (ఐటీ) విభాగం ఐటీ రిటర్నుల గడువును పొడిగించింది. సెప్టెంబరు 15తోనే ఐటీ రిటర్నుల దాఖలుకు చివరి గడువు కాగా.. ఆదాయపు పన్ను విభాగం ఆ గడువు ను ఒకరోజు పొడిగించింది. ఈ మేరకు సోమవారం రాత్రి ఆలస్యంగా ఈ ప్రకటన విడుదలైంది. 2025-26 సంవత్సరానికి ఆదాయపు పన్ను రిటర్ను లు ఐటీఆర్‌లు, దాఖలు చేయడానికి గడువు తేదీని మొదట ఈ ఏడాది జూలై 31న గడువుగా నిర్ణయించారు. కానీ,మళ్ళీ ఆ గడువును సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించారు. అయితే, సోమవారం గడువు ముగుస్తుండటంతో చివరి నిమిషంలో లక్షలాది మంది పన్ను చెల్లింపుదా రులు ఒకేసారి ఫైలింగ్ పోర్టల్‌ను యాక్సెస్ చేసేందుకు ప్రయత్నించా రు. దీంతో పోర్టల్ పై ఒత్తిడి పెరిగి.. పలు సాంకేతిక ఇబ్బందులు తలెత్తాయి. ఈ పరిణామాల నేపథ్యం లో తాజాగా.. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఈ ఐటీఆర్‌ఎస్‌లను దాఖలు చేయడానికి గడువును ఈరోజు మంగళవారం వరకు పొడిగిస్తూ నిర్ణయించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదలైంది. జులై 31వ తేదీ నాటికి దాఖలు చేయాల్సిన ఐటీల దాఖలు గడువు తేదీని మరో రోజుకు పొడిగించి నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనలో పేర్కొంది.

## అసెంబ్లీ సమావేశాలకు ముందే, ఏపీ లో రాజకీయ సెగలు

**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

ఏపీలో అసెంబ్లీ సమావేశాలు మొదలు కాకముందే సమావేశాలకు ఇంకో రెండ్రోజుల సమయం ఉంది. అంత కంటే ముందే అధికార, విపక్షాల మధ్య నెక్స్ట్ లెవల్ లో మాటల యుద్ధం నడుస్తుంది. మధ్యలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ కామెంట్స్ ఇంకా పాలిటిక్స్‌ను హీటెక్కిస్తున్నా యి. దీంతో అసెంబ్లీలో కనిపిం చాల్సిన సభా సమరం కాస్త..డైలాగ్ వార్‌తో ట్రైలర్‌ను తలపిస్తోంది. సభ కంటే ముందే ఏపీ రాజకీయం తెగ ఇంట్రెస్టింగ్‌గా మారుతోంది. దమ్ముంటే అసెంబ్లీకి రావా లని ఇప్పటికే చంద్రబాబు సవాల్ చేశారు. నో వర్క్.. నో పే అంటూ స్పీకర్ బాంబ్ పేల్చారు. జగన్ కోసం రూల్స్ మార్చలేమని డిప్యూటీ స్పీకర్ అంటున్నారు. ఏపీలో కూటమి పవర్‌లోకి వచ్చి 15 నెలలు అయి పోయింది. ఇప్పటివరకు మూడు, నాలుగు సార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. పవర్ కోల్పోయి న మొదట్లో అసెంబ్లీకి వచ్చి శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వైసీపీ ఎమ్మెల్యేలు..తిరిగి అసెంబ్లీ వైపు చూడటం లేదు. ప్రతీసారి అసెంబ్లీ సెషన్ అప్పుడు కూటమి నేతలు సవాల్ విసరడం..దానికి వైసీపీ ఓ మెలిక పెట్టడం కామన్ అయిపోయింది. ఇప్పుడు కూడా అదే డిమాండ్‌ను తెరమీదకు తెచ్చింది వైసీపీ.అయితే ఏపీ అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ కామెంట్స్ కూడా వైసీపీకి ఇబ్బందికరం గా మారాయి. దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సీఎం చంద్రబాబు సవాల్ విసిరి పొలిటికల్ హీట్‌ను పెంచితే..స్పీకర్, డిప్యూటీ స్పీకర్ రూల్స్, లాజిక్స్‌తో వైసీపీని ఇరకాటంలో పెట్టే స్కెచ్ వేస్తున్నారు.

ప్రజా తీర్పుని గౌరవించ కపోతే ఎలా..?

ప్రజలు మీకు ఓటేసిందే వారి సమస్యలను ప్రస్తావించాలని. అసెంబ్లీకి వస్తేనే ప్రజా సమస్యలపై చర్చించొచ్చు అంటున్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. ప్రజా తీర్పుని గౌరవించ కపోతే ఎలా..సభకు రాకుండా ఉంటే ఎలా కుదురుతుందంటూ ఆయన ప్రశ్నిస్తున్నారు. అసెంబ్లీ జరిగేదే ఏడాదికి కేవలం 45 రోజులు..ఆ సమయంలో కూడా సభకు అటెండ్ కాకపోతే




ఎలా అని క్వశ్చన్ చేస్తున్నారు.సభకు హాజరు కాని ఎమ్మెల్యేలు జీతాలు ఎలా తీసుకుంటా రని నిలదీస్తున్న స్పీకర్..నో వర్క్ నో పే రూల్‌ను ప్రస్తావించడం హాట్ టాపిక్ అవుతోంది. ఒక చిన్న ఉద్యోగి విధులకు హాజరు కాకపోతే నో వర్క్ నో పేని అమలు చేస్తున్న పుడు..అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలు జీతాలు తీసుకోవడం కరెక్టేనా అని లాజిక్ పాయింట్‌ను రేజ్ చేశారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు.

జగన్‌కు ప్రతిపక్ష హోదాపై ఆసక్తికర వ్యాఖ్యలు..

స్పీకర్‌కు చెప్పకుండా అసెంబ్లీ వర్కింగ్ డేస్ 60 రోజుల్లో ఒక్కసారి సభకు గైర్హాజరుఅయినా..ఆటోమేటిక్‌గా సభ్యత్వం రద్దవు తుందని నిబంధనల్లో ఉందని కూటమి నేతలు చెబుతున్న మాట. గత సెషన్‌కు ముందే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు సంచలన కామెంట్స్ చేసి చర్చకు దారి తీశారు. జగన్ సభకు రాకపోతే పులివెందులకే ఉప ఎన్నిక వస్తుందని కూడా హెచ్చరించారు. అయితే ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామంటున్న వైసీపీ అధినేతను ఉద్దేశించి డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు లేటెస్ట్‌గా ఇంట్రె స్టింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇచ్చేందుకు నిబంధనలు ఒప్పుకోవడం లేదని.. ఆయన కోసం కొత్తగా విధివిధానాలు రూపొందిం చలేమన్నారు.

## తిరుమలలో నేడు టీటీడీ పాలకమండలి సమావేశం.

తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16 మధ్యాహ్నం 12 గంటలకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన భేటీ. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, గరుడ వాహన సేవపై చర్చ. ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు. ఈ నెల 24న ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ. శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం దంపతులు. భక్తుల రద్దీ మేరకు చేయాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో చర్చ. మరికొన్ని




అంశాలపై చర్చించి తీర్మానం చేయనున్న టీటీడీ బోర్డు.

# తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు!



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16

హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం పలువురు ఐఏఎస్ అధికారులను, నాన్-కేడర్ అధికారులను బదిలీ చేస్తూ.. కొందరికి అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు మంగళవారం తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం జరిగిన బదిలీలు, పోస్టింగ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ మెట్రోపాలి టన్ కమిషనర్‌గా ఉన్న సర్ఫరాజ్ అహ్మద్‌కు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పదవికి అదనపు బాధ్యత లు అప్పగించారు. ఈ బాధ్యతల నుంచి శ్రీ ఎన్.వి.ఎస్. రెడ్డి,ని ప్రభుత్వం రిలీవ్ చేసింది. అలాగే స్టడీ లీవ్ నుండి తిరిగి వచ్చిన శ్రుతి ఓఝాను డైరెక్టర్,విమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ కేర్ గా నియ మించారు. ఈ పదవిలో అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీమతి శ్రీజన జి. నుండి ఆమె బాధ్యతల ను స్వీకరిస్తారు. అలాగే ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఉన్న కృష్ణ ఆదిత్యకు 'తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియ ల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టి ట్యూషన్స్ సొసైటీ కార్య దర్శిగా అదనపు బాధ్యత లను అప్పగించారు. ఈ పదవిలో ఉన్న శ్రీమతి కె. సీతాలక్ష్మి ని ఈ బాధ్యతల నుండి రిలీవ్ చేశారు. వీరితోపాటు హెచ్ఎండిఏ లో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ గా ఉన్న శ్రీవత్సను 'జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ జనరల్' గా నియమించారు. అలాగే, బదిలీ అయిన శ్రీ ఆర్. ఉపేందర్ రెడ్డి స్థానంలో హెచ్ఎండిఏ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను కూడా ఆయనకు అప్పగించారు. ఈ బదిలీలు తక్షణమే అమలులోకి రానున్నాయి.

# మంచిర్యాలలో వందే భారత్ ట్రైన్ హాల్టింగ్!



మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్16

నాగ్‌పూర్-సికింద్రాబాద్ మార్గంలో నడిచే వందే భారత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో స్టాపేజీ మంజూరైంది. ఇది మంచిర్యాల జిల్లా ప్రజల చిరకాల కోరిక నెరవేరడమే కాకుండా, ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త మార్గం వేసిందని ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఈ రైలు స్టాపేజీని సోమవారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన వందే భారత్ రైళ్లు నవభారతంలో ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాయని అన్నారు. తెలంగాణకు అన్ని రకాల నిధులు అందించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణలో ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తుండగా, మరో రెండు రైళ్లను ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ ప్రతిపా దనలపై త్వరలోనే సాను కూల నిర్ణయం వెలువడు తుందని ఆయన ఆశాభా వం వ్యక్తం చేశారు. తనకు మంచిర్యాలతో విద్యార్థి దశ నుంచే మంచి అనుబంధం ఉందని, ఈ రోజు ఈ జిల్లా ప్రజలకు ఒక శుభవార్త చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని సంజయ్ అన్నారు. త్వరలోనే రూ.3.5 కోట్ల వ్యయంతో మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అలాగే, రూ.26 కోట్ల అమృత్ భారత్ నిధులతో మంచిర్యాల రైల్వే స్టేషన్‌ను అత్యాధునికంగా, విమానాశ్రయం తరహాలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

# నేటి నుంచి యధావిధిగా కాలేజీలు.



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16

రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం ఆందోళన చేస్తున్న ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వంతో జరిగిన చర్చల అనంతరం తమ బంద్‌ను విరమించుకున్నాయి మొత్తం 1,207 కోట్ల రూపాయల బకాయిల్లో, ప్రస్తుతం 600 కోట్ల రూపాయలు చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించింది మిగిలిన 600 కోట్ల రూపాయలను దీపావళి నాటికి చెల్లిస్తామని హామీ ఇచ్చింది.

# పెరుగుతున్నసైబర్ నేరాలు

గుంటూరు జిల్లా ప్రతినిధి : ప్రజలకు ఇబ్బంది కల్గించకుండా అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సోమ, మంగళవారాల్లో వెలగపూడి సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సు మంళవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా ముగింపు సమావేశంలో జిల్లా ఎస్పిలు, కలెక్టర్లతో కలిపి శాంతి భద్రతలపై సిఎం సమీక్ష చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ, ఎస్పి వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పి డి.కృష్ణారావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాత్రికి విశాఖ చేరుకోనున్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్.



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16

రేపు విశాఖలో ఔట్‌రీచ్ ప్రోగ్రాం నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ రిఫార్మ్స్ కార్యక్రమం. కార్యక్రమంలో పాల్గొననున్న నిర్మలా సీతారామన్. 'స్వస్త్ నారీ సశక్త పరివార్ అభియాన్' కార్యక్రమంలో పాల్గొననున్న నిర్మలా సీతారామన్. జీసీసీ బిజినెస్ సమ్మిట్'లో పాల్గొననున్న నిర్మలా సీతారామన్. రేపు సాయంత్రం తిరిగి ఢిల్లీ వెళ్లనున్న నిర్మలా సీతారామన్.

# పల్నాడు వినుకొండలో నవ్యాంధ్ర తొలి శాసన సభాపతి కోడెల శివప్రసాద్ విగ్రహం ఆవిష్కరణ.



పల్నాడు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16

కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు కృష్ణ దేవరాయలు, ప్రభుత్వ సలహాదార్లు షరీఫ్,ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడెల శివరామ్.

# పది, పన్నెండో తరగతులకు సీబీఎస్ఈ కొత్త నిబంధనలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16

పరీక్షలు రాయడానికి అర్హత పొందాలంటే విద్యార్థులకు 75% హాజరు తప్పనిసరి... హాజరుకు సంబంధించిన నిబంధనలను పాటించని విద్యార్థులను పరీక్షలకు అనుమతించేది లేదని స్పష్టం చేసిన.

# మతమార్పిళ్లు 'మోసపూరితం' అని తేల్చేదెవరు..?

న్యూఢిల్లీ : మత మార్పిళ్లు 'మోసపూరితమై నవి' అని కచ్చితంగా నిర్ధాంచి చెప్పగలిగే వారెవ్వరని ఇందుకు సంబంధించి పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది అశ్వనీ ఉపాధ్యాయని సుప్రీంకోర్టు నిలదీసింది. దీనిపై తమ వివరణ తెలియాలని నాలుగు వారాల గడువునిస్తూ సంబంధిత రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా మోసపూరిత మతమార్పిళ్లపై సంపూర్ణ నిషేదం విధించాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు వివిధ రాష్ట్రాల్లో మత మార్పిళ్లకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాల చెల్లుబాటును ప్రశ్నిస్తూ కొన్ని పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై ప్రధానన్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవారు, న్యాయమూర్తి కె వినోద్ చంద్ర నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. 'మోసపూరిత మత మార్పిళ్ల'ను నిర్ధారించేవారెవ్వరని న్యాయవాది అశ్వనీ ఉపాధ్యాయని ప్రశ్నించింది. ఒకవేళ రెండు విశ్వాసాలకు చెందిన జంట..మతాంతర వివాహం చేసుకుంటే అది మోసపూరితమైన మత మార్పిడిగా నిర్ధాంచేవారెవ్వరని పిటిషనర్‌ను సూటిగా ప్రశ్నించారు. మత మార్పిళ్ల చట్టాల చెల్లుబాటును ప్రశ్నించిన ఒక ఎన్‌జిఒ తరపు సీనియర్ న్యాయవాది సిపి సింగ్ వాదనలతో ఈ సందర్భంగా జస్టిస్ బిఆర్ గవారు ఏకీభవించారు

# విద్యుత్ శాఖ ఏడిఈఇంట్లో 2 కోట్ల నోట్ల కట్టలు.. హైదరాబాద్ మణికొండలో అవినీతి అనకొండ




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16

హైదరాబాద్ తెలంగాణ విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలం కాదు ఏకంగా అనకొండనే దొరికింది. మణికొండలో విద్యుత్ శాఖలో ఏడిఈ గా (అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్) పనిచేస్తున్న అంబేద్కర్? అక్రమంగా సంపాదించిన 2 కోట్ల నోట్ల కట్టలు ఏసీబీ సోదాల్లో దొరికాయి.

ఏసీబీ ఆ 2 కోట్ల నగదును సీజ్ చేసింది. విద్యుత్ శాఖ ఏడీఈగా పనిచేస్తున్న అంబేద్కర్ ఇంట్లో, అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం నుంచి అంబేద్కర్?కు సంబంధించిన అక్రమాస్తులే లక్ష్యంగా ఏసీబీ సోదాలు చేసింది.

ఏసీబీ అధికారులు ఉదయం నుంచి 15 బృందాలుగా విడిపోయి తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్?తో పాటు పలు జిల్లాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తుంది. ఏ డి ఈ, అంబేద్కర్?పై భారీగా అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కాలంలో ఏసీబీకి విద్యుత్ శాఖ అధికారులు తరుచూ పట్టుబడుతున్నారు. కొండాపూర్?లోని మ్యాగ్నా లేక్ వ్యూ అపార్ట్?మెంట్?లో అంబేద్కర్ నివాసం ఉంది. నానక్ రాంగూడలోని అంబేద్కర్ పర్సనల్ ఆఫీసులలోనూ ఏసీబీ సోదాలు జరిగాయి.

మంగళవారం (సెప్టెంబర్ 16, 2025) తెల్లవారుజామున 5 గంటల నుంచి ఏసీబీ రైడ్స్ కొనసాగుతున్నాయి. అక్రమంగా కూడబెట్టిన ఆస్తులకు బంధువులను బినామీలుగా చేసి అంబేద్కర్ కోట్లు కూడబెట్టాడు. డబ్బు మాత్రమే కాదు అవినీతి సొమ్ముతో హైదరాబాద్ సిటీలో పలు చోట్ల స్థలాలను కొనుగోలు చేసినట్లు కూడా ఏసీబీ తనిఖీల్లో వెల్లడైంది.

ఇప్పటికే అంబేద్కర్ అక్రమాస్తులకు సంబంధించి పలు కీలక డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ తనిఖీలు పూర్తయితే గానీ మణికొండ విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఎంత పెద్ద అవినీతి అనకొండనో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో ఒకేరోజు ఇద్దరు మహిళల మృతదేహాలు లభ్యం




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16

భయాందోళనలో నగర వాసులు చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గోనసంచిలో ఉన్న మహిళ మృతదేహం లభ్యం సంచి నుండి దుర్వాసన రావడం, మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉండడంతో రెండు రోజుల క్రితమే హత్య జరిగినట్టు పోలీసుల అనుమానం బీహారుకు వెళ్లే రైలు కోసం నిన్న అనేక మంది ప్రయాణికులు రైల్వే స్టేషన్‌కు వచ్చారని, వారు వెళ్లిన తరువాత సంచీలో మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులకు తెలిపిన ఆటో డ్రైవర్ మృతి చెందిన మహిళ వయస్సు 30 నుండి 40 ఏళ్ల మద్యలో ఉంటుందని గుర్తింపు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా, డాగ్ స్క్వాడ్ సహాయంతో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపిన పోలీసులు.

# ఆదోని పోలీసులు అంతరాష్ట్ర పశువుల దొంగల ముఠాను అరెస్ట్

కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16 భారీ విలువ కలిగిన పశువులు స్వాధీనం నిందితుల నుంచి రూ.1,49,33,000/- విలువైన 542 పశువులు (మేకలు, పందులు) స్వాధీనం.. వాహనాలు, ఆయుధాలు స్వాధీనంరెండు బోలెరో వాహనాలు, ఒక కారు,వివిధ రకాల మారణాయుధాలు స్వాదీనం.. 25 మంది సభ్యులున్న ఈ ముఠాలో 16 మందిని పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలింపు.. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు.. ఈ ముఠా దొంగతనం సమయంలో అడ్డు వచ్చిన వారిపై కారంపొడి, కర్రలు, రాళ్లు, కత్తులతో దాడులు.. దాడుల్లో బాధితులు, పోలీసులు గాయాలు.. ఈ



ముఠాపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 40కి పైగా కేసులు నమోదయ్యాయి. ఒకరిపై హత్య కేసు, మరొకరిపై హత్యాయత్నం కేసు.. కేసును ఛేదించిన ఆదోని వన్ టౌన్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఎస్పీ ఎం. హేమలత..బైట్ డీఎస్పీ ఎం. హేమలత

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ రేపే అధికారిక ప్రకటన

## బీసీ నినాదంతో ఎం ఎల్ సి తీన్మార్ మల్లన్న కొత్త

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16 రాజకీయ పార్టీ పెట్టేందుకు సిద్ధమయ్యారు. రేపు పార్టీ పేరును అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్లో గం. 11%గావీ%కు ఈ కార్యక్రమం జరగనుంది. 'బీసీల ఆత్మగౌరవ జెండా రేపు రెపరెపలాడబోతుంది. ఈ తెలంగాణ గడ్డ మీద బీసీలు తమకు తాముగా రాజకీయ పార్టీని తీసుకొస్తున్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి చోట బీసీ జెండా ఎగరాలి' అని మల్లన్న ఆకాంక్షించారు.



# జర్నలిస్టులను తిడితే జరిమాన, జైలు శిక్ష అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు



**న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

భారతదేశంలోని వర్కింగ్ జర్నలిస్టులనుగానీ, పాత్రికేయులను బెదిరించినా, తిట్టినా లేదా కొట్టినా 50, వేల జరిమానా, ఐదేండ్లు కఠిన కారాగార శిక్షకు అర్హులవుతారని సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఓ కేసు విచారణ సందర్భంగా ఈ విషయం స్పష్టం చేసింది. ఈ సంచలన తీర్పుతో పలువురు జర్నలిస్టులు తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికాకుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని జర్నలిస్టు సంఘాల నేతలు సీనియర్ జర్నలిస్టులు పేర్కొన్నారు. ఈ తీర్పును వారు ఆహ్వానించారు. అలాగే రాజకీయ నాయకుల నుండి ఒక్కింత రక్షణగా సుప్రీంకోర్టు వారి ఈ తీర్పు ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా ఎన్ వి ఎస్ రెడ్డి నియామకం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

తెలంగాణలో నలుగురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్లు పదవిలో కొనసాగనున్నారు.

# మంగళవారంఅర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేత




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్(టీఏఎన్‌హెచ్ఏ) ప్రకటించింది.

# వినకొండలో కాన్పు.. జిజిహెచ్‌లో మృతి..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

వినుకొండ : పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఏడ్రోజుల క్రితం ప్రసవించిన బాలింత గుంటూరులోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. కాన్పు సమయంలో వైద్యం వికటించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిదంని మృతురాలి కుటుంబీకులు, బంధువులు మంగళవారం రాత్రి వినుకొండలోని ప్రైవేటు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి బాధితులను స్టేషన్ వద్దకు తీసుకెళ్లగా 7 గంటల నుండి 9 గంటల వరకూ చర్చించారు. ఆస్పత్రి యాజమాన్యం, మృతురాలి కుటుంబీకులతో పోలీసులు మాట్లాడి రాజీ కుదిర్చారు. అసలేం జరిగింద నేదానిపై మృతురాలి కుటుంబీకులు మాట్లాడుతూ.. ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామానికి చెందిన నందిని (20)కి గుంటూరుకు చెందిన శివతో వివాహమైంది. తొలికాన్పు కోసం పుట్టింటికి వచ్చిన నందిని వారం కిందట వినుకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రసవించింది. అయితే మూత్ర విసర్జన బ్లాక్ వద్ద రంధ్రం పడి బాలింత పరిస్థితి విషయమించడంతో జిజిహెచ్‌కు తరలించారు. ఆరు రోజులుగా చికిత్స పొందుతున్న ఆమె మంగళవారం మృతి చెందారు.

# అల్లరి చేస్తోందని విద్యార్థిని తలపై కొట్టిన టీచర్ విరిగిన పుర్రె ఎముక




**చిత్తూరు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

పుంగనూరులోని ఓ ప్రైవేట్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న నాగశ్రీ(11)ని ఈ నెల 10న స్కూల్ బ్యాగ్‌తో కొట్టిన ఓ టీచర్ తలనొప్పిగా ఉండటంతో పేరెంట్స్ ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లగా పుర్రె ఎముక చిట్లినట్లుగా తెలిపిన వైద్యులు దీంతో స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు.

# ఏపీలో నేటి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్టు.. నెట్‌వర్క్ ఆస్పత్రుల ప్రకటన రూ.2 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని డిమాండ్ వారంలోగా సమస్య పరిష్కరించాలని ఆశా ప్రతినిధుల లేఖ.

# జీడీపీ వృద్ధికి ఏఐబూస్ట్. ఏఐ వాడకం పెరిగితే పదేళ్లలో అదనంగా రూ.53 లక్షల కోట్ల ఆర్థిక వృద్ధి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16**

మెరుగుపడనున్న ఉద్యోగుల పని సామర్థ్యం అప్పులిచ్చే ముందు బ్యాంకులు సరియైన నిర్ణయాలు తీసుకోగలుగుతాయి నీతిఆయోగ్ రిపోర్ట్‌లి

# సాగర్ 14 గేట్ల ద్వారా నీటి విడుదల



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

విజయపురిసౌత్ : ఎగువన కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం పెరగటంతో మంగళవారం నాగార్జున సాగర్ ప్రాజెక్టు 14 క్రష్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం 6 గేట్లను ఎత్తగా సాయంత్రానికి వరద ప్రవాహం ఒక్కసారిగా పెరగటంతో మరో 8 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,11,048 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఈ సీజన్లో గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేయడం ఇది 4వ సారి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 588.40 అడుగులవద్ద వుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 307.2834 టీఎంసీల నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,048 క్యూసెక్కులను, కుడి కాల్వ ద్వారా 9500 క్యూసెక్కులను, ఎడమ కాల్వ ద్వారా 6022 క్యూసెక్కులను, ఎస్ఎల్‌బిసి ద్వారా 2400 క్యూసెక్కులను, లో లెవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులను, మొత్తంగా రిజర్వాయర్ నుండి 1,62,328 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# రెండో రోజు కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయితీరాజ్ తదితర శాఖలపై సీఎం సమీక్ష



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 16 సీఎం చంద్రబాబు మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల కోసం కార్పోరేషన్ ద్వారా నిధులు స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో అయినా పైలట్ ప్రాజెక్టుగా కార్యక్రమాలు చేపడితే అది రాష్ట్రమంతా వర్తింప చేయండి ఏటి కొప్పాక, కొండపల్లి బొమ్మలు మన సంస్కృతీ సంప్రదాయం, ఆ వృక్షాలు పెంచడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్లు నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయం గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించండి వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచనలు చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలి సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయండి ఏజెన్సీ ప్రాంతాల్లో రూఅర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయితీలుగా తీర్చిదిద్దండి రూరల్ ఏరియా అర్బన్ సౌకర్యాలతో ప్రాంతాలను అభివృద్ధి చేయండి స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ ను ఓ ఉద్యమంగా రాష్ట్రంలో చేస్తున్నాం సింగపూర్ విధానాలను పరిశీలించి ఉమ్మడి రాష్ట్రంలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టాం ఆ తర్వాత క్లీన్ అండ్ గ్రీన్ పచ్చదనం పరిశుభ్రం పేరిట కార్యక్రమాలు నిర్వహించాం స్వచ్ఛత అంటే క్లీన్లినెస్ ఒక్కటే కాదు ప్రజల థింకింగ్ ప్రాసెస్ కూడా మారాలి ఇంట్లో చెత్తను రోడ్డు బయట వేయటం కొందరికి అలవాటు. అలాగే డ్రెయిన్స్ లో చెత్తవేయటం వల్ల అవి అడ్డుపడి నీటి ప్రవాహానికి అడ్డుపడుతుంది గతంలో హ్యాపీ సండే నిర్వహించాం. ప్రజలు తమ టాలెంట్ ను ప్రదర్శించేవారు. లాఫింగ్ సొసైటీ నుంచి షౌటింగ్ సొసైటీల వరకూ వెళ్లాయి జాతరలు అన్నీ ప్రజల గ్యాదరింగ్ కోసమే నిర్వహించే వారు స్వచ్ఛతాహీ సేవ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకూ చేపట్టాలి సర్క్యులర్ ఎకానమీ పాలసీలు ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తాం సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అనేది సక్రమంగా జరగాలి రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా డ్రెయిన్లు సరిగ్గా లేవు మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలి. చాలా చోట్ల మరుగుదొడ్లు లేవు. వాటి వాడకం కూడా జరగటం లేదు పంచాయితీల్లో పిట్స్ ను ఎప్పటికప్పుడు క్లీన్ చేసేలా చూడాలి. అత్యవసర పనులకు నిధులు తక్షణం మంజూరు చేస్తాం కార్యాలయాలు, ప్రాంగణాలు శుభ్రంగా ఉండాలని మంత్రులు, అధికారులు, కలెక్టర్ కార్యాలయాలకు ఆదేశాలు నెట్ జీరో, వేస్ట్ టూ వెల్త్ కాన్సెప్టుతో పనిచేయాలి. గ్రీన్ కవర్ పెంచడానికి కృషి చేయండి. 2029కి 39 శాతానికి 2047 50 శాతానికి గ్రీన్ కవర్ చేరుకోవాలి కార్పోరేట్ సెక్టార్ ను కూడా గ్రీన్ కవర్ పెంచటంలో ఇన్వాల్వ్ చేయాలని డిప్యూటీ సీఎంకు సూచన చేసిన ముఖ్యమంత్రి 10-20 మంది కార్పోరేట్లకు కొంత ప్రాంతం ఇస్తే ఫారెస్టు ఏరియాను అభివృద్ధి చేస్తారు నగర వనాలు కూడా అభివృద్ధి చేయాలి. కార్తీక మాసాన్ని కూడా సెలెబ్రేట్ చేసుకుందాం ఎకోటూరిజం మనకు అతిపెద్ద వనరు జనవరి నుంచి వేస్ట్ అనేది ఎక్కడా కనిపించకూడదు. 83 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేసాం చెత్తపై పన్ను కూడా తీసేసాం. విద్యార్థులకు ఇచ్చిన గ్రీన్ పాస్ పోర్టు ను ప్రమోట్ చేయండి పట్టణాల్లో స్వచ్ఛత కోసం తీసుకునే చిన్న చిన్న మార్పులే మంచి ప్రభావం చూపిస్తాయి. అత్యుత్తమ పనితీరు టెక్నాలజీ, ఇన్నోవేషన్లను అమలు చేయటం పోలీస్ శాఖలో చాలా కీలకం యూరియా అంశంలో కొందరు కావాలనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారు రాష్ట్రంలో కొరత ఉందని వదంతులు సృష్టించి శాంతిభద్రతల సమస్య తీసుకురావాలనే ప్రయత్నం జరిగింది అమెరికా నుంచి 750కి పైగా తప్పుడు పోస్టులు పెట్టారు రైతులు-ప్రభుత్వం మధ్య వివాదం సృష్టించే ప్రయత్నం చేశారు. ఇలాంటి వాటినే రియల్ టైమ్ గవర్నెన్సులో విశ్లేషించి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలి క్రైమ్ రేట్ 4 శాతం మేర, సైబర్ క్రైమ్ 16 శాతం పెరిగిందని చెబుతున్నారు శాంతిభద్రతల విషయంలో ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలి. డ్రగ్స్ నివారణపై ఇంకా ప్రచారం పెరగాలి. గంజాయి వినియోగం అరికట్టేలా మరింత ఫోకస్ పెట్టాలి. గంజాయి రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టేలా నిఘా పెంచాలి. డ్రగ్స్ ను ఓవర్ నైట్ నియంత్రించాం అనుకోవటం సరికాదు అదో నిరంతర ప్రక్రియగా కొనసాగాలి సీసీటీవీ కెమెరాలు భద్రతా పర్యవేక్షణకు ఉపయోగపడతాయి. నియంత్రణ లేకపోవటం వల్లే 90 శాతం మేర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి సైబర్ క్రైమ్ లో ప్రజలు నెలకు రూ.30 కోట్ల మేర కోల్పోతున్నారు. క్రిమినల్స్ టెక్నాలజీ మాస్టర్లుగా ఉన్నారు వారికంటే అడ్వాన్స్‌గా మనవాళ్లు మారాలి. ఫోరెన్సిక్స్ కూడా మరింత సమర్ధవంతంగా ఉండాలి. క్రైమ్ జరిగిన తర్వాత ఎంత సమయంలోగా ఘటనా స్థలికి వెళ్లగలుగుతున్నారు, క్రైమ్ సీన్ ప్రొటెక్షన్ ఎలా జరుగుతోందన్నది కూడా ముఖ్యం పోలీసు డాగ్స్ శిక్షణ, ప్రతీ రెవెన్యూ డివిజన్ లో డాగ్ స్క్వాడ్ ఉండాలి. క్రైమ్ సీన్ సైట్ ను డెస్ట్రాయ్ చేయటం పెద్ద నేరం వివేకా హత్యకేసు అతిపెద్ద ఘటన. ఒక సీఐ దగ్గరుండి రక్తం కడిగించటం ఏమిటి? అప్పట్లో ఆ వివరాలను ఎవరూ నా నోటీసుకు తేలేకపోయారు. అంతర్గత భద్రత అనేది ఇప్పుడు ఓ అంశంగా మారిపోయింది. దీనిపైనా దృష్టి పెట్టాలి. ఇంటెలిజెన్స్ నిఘా మరింతగా పెరగాలి. టూరిజం రావాలి అంటే భద్రత ఉండాలి జిల్లాల్లో బ్యాండ్ విడ్త్ పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం ఆర్టీజీఎస్ తో లింక్ చేసి సమాచారం ప్రభుత్వం నుంచి ఇస్తాం అవేర్ ద్వారానూ 42 పారామీటర్లలో సమాచారం పోలీసులకు అందేలా చేస్తాం సింగపూర్ లో విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ టెక్నాలజీ అందిపుచ్చుకుని మనం అదే స్థాయికి వెళ్లాలి క్రైమ్ కన్విక్షన్ రేట్ ను పెంచాల్సి ఉంది. లా ఆండ్ ఆర్డర్ లో నో కాంప్రమైజ్, జీరో టాలరెన్స్ మా ప్రభుత్వ విధానం సుగాలీ ప్రీతి కేసును ఇప్పుడు సీబీఐకి పంపించాం పాత సెన్సిటివ్ కేసులు వెలికితీయండి. గత ప్రభుత్వంలో జరిగిన సుబ్రహ్మణ్యం హత్య, డాక్టర్ సుధాకర్, చంద్రయ్య హత్యకేసు, అమర్నాథ్ గౌడ్ కేసు వంటివాటిల్లో బాధితులకు న్యాయం చేయాలి. యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్ విస్తృతం కావాలి. సీరియస్ క్రైమ్ ను 50 శాతానికి తగ్గించగలం ఈ విషయంలో కొందరిని గట్టిగా డీల్ చేసి నేరస్తుల్లో భయం తేవాలి. గత ఏడాది కంటే ఈసారి 30 శాతం నేరాల రేటు తగ్గేలా పోలీస్ యంత్రాంగం కృషి చేయాలి. అలాగే ప్రజల్లో సంతృప్త స్థాయి పెరగాలి మనసుపెట్టి పనిచేస్తే అన్నీ సాధ్యమే. శాంతిభద్రతల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ లేదు. గతంలో కమ్యూనల్ వయలెన్సు విషయంలో నేను స్పాట్ కు కూడా వెళ్లాను. గంటలోగా క్రైమ్ సీన్ కు వెళ్లగలిగితే నేరాలకు పాల్పడేందుకు నేరస్తులు ఎవరూ ధైర్యం చేయలేరు లా అండ్ ఆర్డర్ లో ఫర్మ్ నెస్ ఉంది అనే భావన ప్రజల్లో ఉండాలి.

# ఖరీదైన వాహనాలే లక్ష్యంగా..




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఈపూరు : ఖరీదైన ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు ఎ.ముప్పాళ్ల రోడ్డులోని గోపువారిపాలెం జంక్షన్ వద్ద మంగళవారం అరెస్టు చేశారు. వారి నుండి 15 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను స్థానిక పోలీస స్టేషన్‌లో డిఎస్పీ ఎం.హనుమంతరావు వెల్లడించారు.. నరసరావుపేట పట్టణంలోని వరవకట్ట ప్రాంతానికి చెందిన షేక్ అష్రఫ్, షేక్ జమీర్ మీరావాలి, రొంపిచర్ల మండలం కుంకులగంట గ్రామానికి చెందిన మేదరమెట్ల గణేష్, నాదెండ్ల మండలం సాతులూరు గ్రామానికి చెందిన షేక్ సల్మాన్ అనే నలుగురూ కలిసి ముఠాగా ఏర్పడ్డారు. మార్కెట్లో ఖరీదైన ద్విచక్ర వాహనాలను (బుల్లెట్, యూనికాన్) లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలోనూ చోరీలు చేసి ఆరు బుల్లెట్ వాహనాలు, మూడు యూనికాన్ బైక్‌లు, ఐదు స్కూటీలు, ఒక షైన్ వాహనాలను దొంగిలించారు. వాటిని వేర్వేరు ప్రాంతాల్లో అమ్ముకుని, ఆ డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. వీరు గతంలోనూ పలు నేరాల్లో నిందితులుగా ఉన్నారు. షేక్ అష్రఫ్‌పై 17 కేసులు, షేక్ జమీర్ మీరావలిపై 4 కేసులు, మేదరమెట్ల గణేష్‌పై 12 కేసులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నరసరావుపేటకు చెందిన ఉపాధ్యాయుడు పొట్టసిరి తిరుపతిరావు తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌పై గతనెల 8న ఈపూరు మండలం ఊడిజర్ల గ్రామానికి ఓ ఫంక్షన్‌కోసం వెళ్లారు. వాహనాన్ని ఇంటి పక్కనే ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే లేచి చూడగా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టి నిందితుల్ని అరెస్టు చేశారు. అరెస్టులో ప్రతిభ చూపిన వినుకొండ రూరల్ సిఐ ప్రభాకరరావు, ఎస్సై యు.ఉమామహేశ్వరరావు, సిబ్బందికి రివార్డుల కోసం జిల్లా ఎస్పీకి నివేదిస్తామని డిఎస్పీ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు.